విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 8
బుధవారం 27, ఆగస్టు 2025

పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో విశ్వమాత మథర్ థెరిసా జయంతి

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : విశ్వమాత మథర్ థెరిసా జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం ఉల్లివీధి, ఫైర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహం మేనేజర్ త్యాడ రామకృష్ణారావు (బాలు) ఆధ్వర్యంలో మథర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ నిరాశ్రయుల వసతి గృహం మేనేజర్ త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ ప్రేమకు, సేవకు ప్రతిరూపమైన విశ్వమాత మథర్ థెరిసా ప్రపంచానికి ఆదర్శమని, మానవతా వాదులు అందరూ పూజించే దేవతని అన్నారు.

మృతి చెందిన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యం లేదా ప్రమాదవసాత్తు మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబాలతో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ పోలీసు కార్యాలయంలోమంగళవారం సమావేశం నిర్వహించివారికి ప్రభుత్వం నుండి రావాల్సిన సర్వీసు బెనిఫిట్స్, వారి సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పని చేస్తూ, అనారోగ్యం లేదా ప్రమాద కారణాలతో ఆకస్మికంగా మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులతో సమావేశమై, వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన సర్వీసు బెనిఫిట్స్, వారి కుటుంబాల సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలు గురించి పోలీసు కార్యాలయ అధికారులు, పోలీసు కుటుంబాలతో జిల్లా ఎస్పీ చర్చించారు. మృతి చెందిన ఒక్కొక్క పోలీసు కుటుంబానికి పెండింగులో ఉన్న సర్వీసు బెనిఫిట్స్, ప్రస్తుతం వాటి స్థితి, ప్రగతి, కుటుంబంలో అర్హత కలిగిన వ్యక్తులకు కారుణ్య నియామకాలు చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి కార్యాలయ అధికారులను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబాలకు మినహా మిగిలిన వారికి అన్ని బెనిఫిట్స్ ను ఇప్పటికే అంద జేయడం జరిగిందన్నారు. పెండింగులో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టేందుకు అర్హతలు కలిగిన వ్యక్తులు వెంటనే ధృవ పత్రాలను జిల్లాపోలీసు కార్యాలయంకు అందజేస్తే, కారుణ్య నియామ కాలకు చర్యలు చేపడతామన్నారు. మరణించిన పోలీసు కుటుంబాలకు ఏ సందేహాలున్నా, సమస్యలున్నా లేదా సహాయం కావాలన్నా పోలీసు కార్యాలయ ఉద్యోగులను లేదా తనను నేరుగా సంప్రదించ వచ్చునన్న భరోసాను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిఓ పరిపాలనాధికారి పి.శ్రీనివాసరావు, రిజర్వు ఇన్స్ పెక్టరు ఎన్.గోపాల నాయుడు, ఆఫీసు సూపరింటెండెంట్లు టి.రామకృష్ణ, వెంకటలక్ష్మి, ఆర్.ఎస్.ఐ. ప్రసాదరావు, పోలీసు అసోసియేషను అధ్యక్షులు కే.శ్రీనివాస రావు, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులు, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎరువుల దుఖాణాలలో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర - జామి : మండలంలోని పలు రైతుసేవాకేంద్రాలు, ఎరువుల దుఖాణాలలో మంగళవారం విజిలెన్సు, వ్యవ సాయ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా తనిఖీలను చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన తనిఖీలలో ప్రధానంగా ఎరువుల నిల్వలు, స్టాక్ రికార్డులు, బిల్లుల పుస్తకాలు, ఈపోస్‌మిషన్‌లను తనిఖీ చేసారు. కొత్తవలస ఎడిఎ బి.భానులత, విజిలెన్సు సిఐ బి. సింహా చలం ఆద్వర్యంలో జరిగిన తనిఖీలలో జామి తహశీల్దార్ కృష్ణంరాజు, ఎస్ఐ వీర జనార్ధన్, మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ, ఎఇవో షేక్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధి కారులు మాట్లాడుతూ ఎరువులు ఎక్కువ ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - విజయనగరం, కంటోన్మెంట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఉత్తర్వులు మేరకు విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ. కృష్ణ ప్రసాద్ మంగళవారం నాడు తారస్, కిరణం మహిళా సమాఖ్య, స్వాతి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించి ఏర్పాటుచేసిన న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెూటల్ వైట్ల రెసిడెన్సి వేదికగా బాల్య వివాహాలపై న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ 18 సంవత్సరము లోపు బాల బాలికలకు వివాహము చేయుట చట్టరీత్యా నేరమని అందుకు తగిన శిక్షలు ఉంటాయని తెలియజేశారు. చిన్న వయసులోనే వివాహాలు చేయటం వల్ల అనేక అనేక అనారోగ్య సమస్యలు శారీరక సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. బాల్య వివాహాల రద్దు చట్టం గురించి స్వచ్ఛంద సంస్థల తరఫున వచ్చిన ప్రేక్షకులందరికీ తెలియజేశారు. ప్రతి గ్రామ గ్రామాలలో బాల్యవివాహాల నిషేధం పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యవంతం కలిగించాలని, అందు నిమిత్తము ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. సదస్సులో కిరణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే.నాగమణి ,తారస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు స్వాతి,మహిళా సంఘం అధ్యక్షులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జి.హిమబిందు, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బిహెచ్.లక్ష్మీ పాల్గొన్నారు.

వినాయకుని ప్రతిమలు పంపిణీలో సిరమ్మ



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వినాయక చవితి సందర్భంగా విజయనగరం కోట జంక్షన్‌లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్. ఆర్. సి.పి.జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని స్థానిక పట్టణ ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలు, వినాయకుని ప్రసాదాలు పూజా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ మట్టి వినాయకునితోనే పూజించాలని ఇది పర్యావరణానికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచానికి మదర్ థెరీసా అందించిన సందేశం వెలకట్టలేనిది

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో సి.బి.కాలనీలో గల థెరీసా క్లబ్ ఆధ్వర్యంలో మదర్ థెరీసా 115వ జన్మదిన వేడుకులకు విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ - మదర్ థెరీసా 115వ జన్మదిన వేడుకుల్లో తానుకూడా పాల్గొనడనం ఆనందంగా ఉందన్నారు. మదర్ థెరిసా జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మదర్ థెరిసా చూపిన మానవతా మార్గంలో మనమంతా నడవాలని పిలుపునిచ్చారు. సమాజానికి థెరిస్సా అందించిన సేవలు అమూల్య మైనవన్నారు. థెరీసా క్లబ్లో 800 మంది సభ్యత్వం కలిగి ఉండడాన్నికొనియాడారు. థెరీసా క్లబ్ ఆధ్వర్యంలో గత 5సం.లుగా ప్రతి రోజూ 250 మంది రోగులకు జిల్లా ఆసుపత్రిలో అన్నదానం, మహిళలకు టైలరింగ్, పిల్లలకు కంప్యూటర్ కోర్స్ వంటి స్కిల్ డెవెలప్మెంట్ కోర్సులు నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైకిళ్ళు ఉచితంగా పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను చేపడు తున్నందుకు థెరీసా క్లబ్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం, థెరీసా క్లబ్లో టైలరింగ్ నేర్చుకున్న మహిళలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో థెరీసా క్లబ్ అధ్యక్షులు గ్రంధి విష్ణుమూర్తి, వ్యవస్థాపకులు కె.టి.కురియాకోస్ మరియు థెరీసా క్లబ్ నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

తుఫానుకు పశువుల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కే.గాయత్రి

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రైతులు, పశుపోషకులు, మేకలు,గొర్రెల కాపరులు తుఫాను విపత్తుల సమయంలో పశువుల సంరక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మండల పశు వైద్యశాల డాక్టర్ కే.గాయత్రి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పశువుల కోసం ఎత్తైన ప్రదేశాలలో సురక్షితమైన షెల్టర్లను ఏర్పాటు చేసుకోవాలని,పశువులకు శుభ్రమైన మేత, శుభ్రమైన నీరు అందుబాటులో ఉంచుకోవాలని మీ ప్రాంతంలో వరద హెచ్చరిక వ్యవస్థను తెలుసుకొని,దాని గురించి అవగాహన, కలిగి ఉండాల న్నారు. వరదలు వచ్చినప్పుడు, పశువులను వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పిడుగుపాటు నుండి పశువులను రక్షించడానికి ఉరు ములు, మెరుపులు వచ్చేటప్పుడు పశువులను చెట్ల క్రింద కాకుండా సురక్షితమైన షెడ్లలో ఉంచాలన్నారు. పిడుగు పాటుకు గురైన పశువులకు వెంటనే పశువైద్యుని సహాయం అందించాలని పశువులు, రైతులు, కూలీలు ఉరుములు, మెరుపులు వచ్చేటప్పుడు చెట్ల క్రింద,ఉండకూడదన్నారు. రైతులు, గొర్రెల, మేకల కాపరుల దగ్గర ఉన్న మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి వాటిని దూరంగా ఉంచా లన్నారు. వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలి. అలాగే పశువులను గుంపులుగా కాకుండా విడివిడిగా ఉంచడం మంచిదని గొర్రెలు కాపరులకు సూచించారు.

ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - డెంకాడ : మండలంలోని మంగళవారం వ్యవసాయ సిబ్బంది ఆకస్మికంగా ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి రైతుకు ద్రవరూప ఎరువులపై అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర రావు సూచించారు, మండలంలోని మోపాడ సత్తిరాజు ఎంటర్ప్రైజెస్, డెంకాడ, సాయి కృష్ణ రైతు మిత్ర గ్రూప్ ఎరువులు దుకాణంలో డెంకాడ పిఎసిఎస్ లో మంగళవారం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర రావు, తాసిల్దార్ రాజారావు, వ్యవసాయ అధికారి సంగీత ఆకస్మికతనిఖీలును చేపట్టారు, ఎరువుల నిలవలను స్టాక్ బోర్డులను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు, ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి రైతు ద్రవరూప ఎరువులు నానో యూరియా నానో డి ఏపి లను ఉపయోగించడం వలన నాణ్యమైన దిగుబడులతో పాటు సాగు కొంచెం తగ్గించుకోవచ్చునని తెలిపారు, అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులు, 28-28-0,14-35-14, వినియోగించాలని తెలిపారు, మండలంలో రైతు సేవ కేంద్రంలో గాని, పి ఎ సి ఎస్ లలో గాని, ప్రైవేట్ దుకాణంలో గాని ఎరువులు ఎంఆర్పి మించి అమ్మిన కృత్రిమ కొరత సృష్టించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతేకాకుండా వారి లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకోటి, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చింతే

విశాలాంధ్ర - భోగాపురం : భోగాపురం విమానాశ్రయ నిర్మాణంతో భవిష్యత్తులో అభివృద్ధి జరుగుతుందో లేదో తెలియదు కానీ, ప్రస్తుతం మాత్రం మండల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చినుకు వర్షం పడినా రోడ్లన్నీ దెబ్బ తినడంతో ప్రయాణం కష్టతరమైంది.ఎయిర్‌పోర్ట్ పరిధిలో ఉన్న చెరువులను కప్పివేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్ళే మార్గం లేక రహదారులపైకి దూసుకువస్తోంది. నీటిని బయటకు తరలించేందుకు కల్వర్టులు నిర్మించాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల ఇళ్లలోకి, పంట పొలాల్లోకి నీరు చేరుతోంది. ప్రత్యేకంగా రెడ్డికంచేరు నుంచి దిబ్బలపాలెం రహదారి, అలాగే సవరవిల్లి నుంచి కౌలువాడ గ్రామ రహదారి పూర్తిగా దెబ్బతింది. దీంతో గ్రామాల మధ్య రాకపోకలు తీవ్రంగా అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. అధికారి యంత్రాంగం వెంటనే స్పందించి, కల్వర్టులు నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ అవగాహన

విశాలాంధ్ర - భోగాపురం : ముంజేరు గ్రామ యువకుడు నాళం శ్రీధర్ ప్రత్యేకంగా తయారు చేసిన అశోక చెట్ల విత్తనాలు కలిగిన మట్టి వినాయక ప్రతిమలను మండలంలోని పాఠశాలల విద్యార్థులకు అందించారు. 2019 నుండి ఇప్పటివరకు పర్యావరణ పరిరక్షణపై పిల్లలలో అవగాహన పెంచేందుకు విశ్రాంత ఉపాధ్యాయుడు భోగాపురం సూరిబాబు ఆధ్వర్యంలో ముంజేరు, రామచంద్రపేట, అక్కివరం తదితర పది పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. విత్తనాలు అమర్చిన మట్టి వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం ద్వారా కొత్త మొక్కలు మొలకెత్తుతాయని శ్రీధర్ పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యం తెలియజేయాలని సంకల్పంతో చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయమని ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాళం అనూష, లింగం లోకేష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన పీఏసీఎస్ అధ్యక్షులు అలివేణి

విశాలాంధ్ర - దత్తిరాజేరు : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను పిఎసిఎస్ అధ్యక్షులు వంగపండు అలివేణి మంగళవారం చుక్కపేట గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ పాత రేషన్ కార్డులకు బదులుగా కూటమి ప్రభుత్వం ఈ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకు వచ్చిందని అన్నారు. అదే విధంగా గడసాం గ్రామంలో టిడిపి ఉపాధ్యక్షులు మజ్జి మహేష్, ఇంగిలాపల్లి గ్రామంలో గాడి కృష్ణ, తాడ్డి రవి ఆధ్వ ర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్ర శేఖర్, మిత్తిరెడ్డి ఈశ్వరరావు, బోడసింగి సత్తిబాబు, ఎంపీటీసీ వంగపండు కృష్ణమూర్తి, తహసీల్దార్ విజయభాస్కర్, రేషన్ డీలర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

బిల్లుల చెల్లింపునకు ప్రతిపాదనలు పంపండి

జిల్లా కలెక్టర్ డా.బి.అర్. అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : నిర్మాణాలు పూర్తయిన ఎం.పి.ఎఫ్.సి. (మల్టీ పర్పస్ ఫెసిలిటేటింగ్ సెంటర్) గొడౌన్‌లకు బిల్లులు చెల్లింపులకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సహకార శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో నిర్మిస్తున్న ఎం.పి.ఎఫ్.సి. (మల్టీ పర్పస్ ఫెసిలిటేటింగ్ సెంటర్) గొడౌన్‌ల నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తయిన 11 గోడౌన్లకు ఫైనల్ పేమెంట్ కొరకు, ఒక గోడౌన్‌కు పార్ట్ ఫైనల్ పేమెంట్ కొరకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. పనులు మొదలుకాని గోడౌన్ లకు అనుమతులు రద్దు చేయాలని తెలిపారు. మిగిలిన వాటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా సహకార శాఖ అధికారి పి. రమేష్, డిసిసిబి సీఈవో ఉమామహేశ్వరరావు, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెదేపా పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర - రాజాం : తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం విజయనగరం, పీవిజి.రాజు (క్షత్రియ) కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే కోండ్రు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీని మరింత బలోపేతం చేసి, తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించబడింది.కేడర్‌ను ఒకే తాటిపైకి తీసుకురావడం, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ఇచ్చిన హామీలలో అనేకం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేశారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నాం అని స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని సూచించారు. పార్లమెంట్ కమిటీల నుంచి సమాచారాన్ని అధిష్టానానికి అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ,జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున,మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి, త్రిసభ్య కమిటీ సభ్యులు నవాజ్ షరీఫ్, మినిస్టర్ ఫర్ లేబర్, ఫ్యాక్టరీస్, బోయిలర్స్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ వాసంశెట్టి సుభాష్, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే గనబాబు, తదితర నేతలతో పాటు మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు,మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు, గురవాణ నారాయణ రావు, గట్టి భాను, కిమిడి అశోక్ కుమార్, సుమల వెంకట మన్మధరావు, సమతం శ్రీను, మహేష్, వల్లూరి గణేష్,దుప్పల పూడి శ్రీను, దూబ ధర్మారావు,మొయ్యి నారాయణ అప్పడు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, జయరాం, గణపతి రాజాం నియోజకవర్గం తెదేపా నేతలు పాల్గొన్నారు.

మాతృ భాష సజీవ సమాజ దర్పణం : ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీనివాసన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : భాష మాధ్యమం కాదు అని అది జాతి సంస్కృతి అని, తెలుగు భాష సజీవ సమాజ దర్పణం అని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ పేర్కొన్నారు. 29న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా పరరిక్షణ సమితి, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఉత్సవంలో పాల్గొని మాట్లాడుతూ మాతృమూర్తి, మాతృభూమి, మాతృభాషే మన అస్తిత్వం, ఘనమైన తెలుగుదనాన్ని రాబోయే తరాలకు ఘన చరిత్రగా మనం అందించాలంటే భాషను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ మాతృభాష తల్లితో సమానం. తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేనట్లుగానే... అమ్మ భాషకూ ప్రత్యామ్నాయం లేదని ,ఆత్మలను పలికించేదే అసల్కైన భాష లేనప్పుడు అది కంఠశోష అని డాక్టర్ సి నారాయణరెడ్డి చెప్పిన మాటలు అక్షర సత్యాలని అన్నారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత దాసరి తిరుపతినాయుడు, డాక్టర్ జక్కు రామకృష్ణ, మానాప్రగడ సాహితి, డాక్టర్ సూర్యకాంతి, చివుకుల శ్రీలక్ష్మి, గురజాడ ఇందిర, సాలూరు సంతోషి తదితరులు తమ కవితలతో పద్యాలతో పాటలతో అందరినీ అలరించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్నవారందరినీ ఉపకులపతి ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్, సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు. ముందుగా మేకా అనంతలక్ష్మీ జ్యోతి ప్రజ్వలనం చేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయం పరిపాలనాధికారి డాక్టర్ ఎన్ వి ఎస్ సూర్యనారాయణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ ఉత్సవంలోవిశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ విభాగం డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్రబాబు, స్టూడెంట్స్ వెల్ఫేర్‌డీన్ డాక్టర్ బొంతు కోటయ్య, సమితి గౌరవ సలహాదారు ఎం సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన అవనాపు విక్రమ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కాలుష్య రహిత వాతావరణాన్ని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అవనాపు విక్రమ్ అన్నారు. మంగళవారం విజయనగరం జిల్లా కేంద్రంలోని బ్యాంకు కాలనీలో బాలాజి వాకర్స్ క్లబ్ నందు ఆయన మట్టి వినాయక ప్రతిమలను క్లబ్ సభ్యులకు, స్థానికులకు పంపిణీ చేశారు. రంగులు, రసాయనాలు పూయని, మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావణాన్ని పరిరక్షిద్దాం అని ఆయన పిలుపు నిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడంలో తన వంతు బాధ్యతగా గత పదేళ్ల నుండి నగరంలో వివిధ ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మట్టి గణపతి ప్రతిమలను అందించడం అలవాటుగా చేసుకున్నామన్నారు. మట్టి ప్రతిమల పంపిణీ ద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత వాతావరణాన్ని అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, మట్టి వినాయకున్ని పూజించడం వలన పుణ్యం, పురుషార్థం లభిస్తాయన్నారు. అంతే కాకుండా భావి తరాలు కాలుష్య కోరల్లో చిక్కుకోకుండా పరిరక్షించుకోగలమని అన్నారు. కార్యక్రమంలో బాలాజి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు డి.నాగలక్ష్మి, కార్యదర్శి శ్రీదేవి గారు, కోశాధికారి టి.అరుణ, సభ్యులు జి.కృష్ణంరాజు, రామరాజు, ఫణిరాజు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు నాణ్యమైన వస్తువులను సకాలంలో పంపిణీ చేయాలి

జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

విశాలాంధ్ర - విజయనగరం, కంటోన్మెంట్ : అనుబంధ పోషకాహార పంపిణీ కార్యక్రమంలో నాణ్యమైన వస్తువులను సకాలంలో పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్, అనుబంధ పోషకాహార కార్యక్రమ జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ చైర్మన్ సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమీక్షా సమావేశంలో బాల సంజీవిని పథకం, అంగన్వాడీ కేంద్రాలకు పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం, పప్పు, నూనెలు, సరఫరాదారులు నుంచి పంపిణీ జరుగుతున్న గుడ్లు, పాలు, పౌష్టికాహార కిట్లు, బాలామృతం సరఫరాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్, కమిటీ చైర్మన్ సేతు మాధవన్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న ఆహార పదార్థాలు, పోషకాహార కిట్లు నాణ్యత, కొలతలు నిర్దేశించిన ప్రమాణాలలో ఉండాలని తెలిపారు. సకాలంలో లబ్ధిదారులకు పంపిణీ కావాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు ప్రతి నెల వారి పరిధిలో 30 శాతం అంగన్వాడి పాఠశాలలను వ్యక్తిగతంగా తనిఖీ చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న ఆహార పదార్థాలు, పోషకాహార కిట్లు నాణ్యత, కొలతలపై లబ్ధిదారుల అభిప్రాయం సేకరించాలని, కలెక్టర్ కార్యాలయం నుండి ప్రతి మండలం, ప్రాజెక్టు పరిధి నుండి కొంతమంది లబ్ధిదారులకు ఫోన్ చేసి వారి అభిప్రాయాలు తెలుసుకొని వచ్చే సమావేశానికి నివేదిక అందజేయాలన్నారు. పాలు, కోడిగుడ్లు సకాలంలో సరఫరా చేయాలని, ఎటువంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పంపిణీదారులకు తెలియజేశారు. పోషకాహార వస్తువులు నాణ్యత విషయంలో ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడి ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు, సివిల్ సప్లై అధికారులు, పంపిణీ దారులు సమన్వయం తో పనిచేయాలని తెలిపారు. పోషకాహార వస్తువులు సరఫరా వివరాలను, జరుగుతున్న ప్రక్రియ గురించి పంపిణీదారులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి టీ. విమలా రాణి జిల్లా లో అమలు జరుగుతున్న కార్యక్రమం వివరాలు తెలియజేస్తు జిల్లాలో 2499 అంగన్వాడి కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. వీటి ద్వారా మూడు సంవత్సరాల లోపు పిల్లలు 40118 మందికి, మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు 16604 మందికి, గర్భిణీలు 8199, బాలింతలు 7297 మందికి అనుబంధ పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి, జిల్లా సప్లై అధికారి జి.మురళి నాథ్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బి.శాంతి, ప్రాజెక్ట్ అధికారులు, పంపిణీదారులు పాల్గొన్నారు.

వర్షాలకు ఉద్యాన పంటలపై జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర - వేపాడ : తుఫాను వర్షాలకు ఉద్యాన పంటలైన అరటి బొప్పాయి మామిడి కూరగాయలు పంటల్లో నీరు నిల్వ ఉండడంతో తెగులు సోకే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు వహించాలని ఉద్యానవన శాఖ అధికారిణి పి.పద్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ నిల్వ నీటిని త్వరగా బయటికి పోయేలా చూడాలని, అరటి తోటలో విరిగిపోయిన చెట్లను రెండు పిలకలు ఉంచి కోయాలన్నారు. అలాగే బొప్పాయి తోటలో మొక్కలు మొదల దగ్గర నీటిని తీసివేసి మేటాలాక్జల్ ఎం.జెడ్, లేదా సిఓసి మూడు గ్రాములు నీటిలో కలిపి మొక్కలు మొదలు దగ్గర జల్లాలన్నారు.అలాగే మామిడి తోటల్లో విరిగిన కొమ్మలను కత్తిరించి పై భాగాన బోర్డు పేస్టును లేదా సి ఓ సి ను పూతగా పూయాలన్నారు. అలాగే కూరగాయల పంటల్లో వర్షాలు ఆగిన వెంటనే 19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలను పంటలపై పిచికారి చేయాలని అన్నారు. కావున రైతులందరూ ఉద్యానవన పంటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

ప్రైమరీ స్కూల్‌ను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో మంగళవారం అంట్లవార గ్రామంలో ప్రైమరి స్కూల్‌ను ఎంఈఓ జే.తిర్థాధరావు పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టికను, స్టూడెంట్స్ అకాడమిక్ లెవెల్స్‌ను పరిశీలించారు. హోమ్ వర్క్ పరిశీలించి, లైబ్రరీ బుక్స్ యొక్క ఉపయోగాలను తెలిపారు. చదవడం, వ్రాయడం మరియు మరుగుదొడ్లును త్రాగునీటిని పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనంను మరియు తదితర అంశాలను ఎంఈఓ జే.త్రినాధరావు పరిశీలించారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - బొబ్బిలి: నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి కోటలో లబ్దిదారులకు అందజేశారు. బొబ్బిలి మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన రౌతు ఈశ్వరరావుకి 73 వేల 428 రూపాయలు, బొబ్బిలి మున్సిపాలిటీకి చెందిన కోరుకొండ ఇందిరకి 40 వేల రూపాయలు, రామభద్రపురం మండలం శిస్తు సీతారాంపురం గ్రామానికి చెందిన యలగాడ గణపతిరావుకి 25 వేల 260 రూపాయలు, బొబ్బిలి మున్సిపాలిటీకి చెందిన ఆరిశెట్టి వరలక్ష్మికి రూ25 వేల రూపాయలు, బొబ్బిలి మున్సిపాలిటీకి చెందిన వద్దాది అప్పారావుకి 20 వేల రూపాయలు అందజేశారు.

వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయనగరం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దృష్ట్యా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగర ప్రజల అప్రమత్తంగా ఉండాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24/7 ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేసామన్నారు. ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినట్లయితే 98499 06486 అనే నెంబర్ కు కాల్ చేయవచ్చునని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. లోతట్టు ప్రాంతం వారికి ఇబ్బందులు తలెత్తినట్లయితే ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. గాధిఖాన ప్రాంతీయులకు లార్డ్ కిచినీర్ ఎంపీ స్కూలు, బుచ్చెన్నకోనేరు ప్రాంతీయవాసులకు నూతి వారి ఎంపీ స్కూలు, రాజీవ్ నగర్ ప్రాంత వాసులకు లంక వీధి స్కూలు, తోటపాలెం ప్రాంతీయులకు ఎంపీ స్కూలు, అరకాల గెడ్డ వీధి వారికి ఎస్ ఆర్ హెచ్ ఎం పీ స్కూలు, దాసన్నపేట వాసులకు ఆనంద గజపతి ఆడిటోరియం, మంగళ వీధి ప్రాంతీయులకు ఎం ఆర్ కాలేజ్ లలో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షురాలుగా ప్రభావతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సభ్య సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి అన్నారు. మంగళవారం ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళ అధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు, గ్లోబల్ చైర్మన్ టి.జి.వెంకటేష్, గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరి రామకృష్ణ, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, గ్లోబల్ వర్కింగ్ మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా స్థాయిలో మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తూ, మహిళలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పట్ల అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం మహిళా జిల్లా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రభావతిని వాసవి చారిటీ గ్రూప్ అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్, కార్యదర్శి డిమ్స్ రాజు, కోశాధికారి సముద్రాల నాగరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు విజ్జపు విజయ్ కుమార్, చిట్టూరి మురళీ కృష్ణ, రత్నారావు తదితరులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.కాళిదాసు, జగన్నాథం, జానకి, వి.పద్మ, లక్ష్మి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఎగిస్ డిజిటల్ వారిచే క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్



విశాలాంధ్ర - విజయనగరం టౌన్: గాజులరేగ స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఎగిస్ డిజిటల్ వారిచే క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది. ఇందులో సివిల్, ఇ. ఇ. ఇ మెకానికల్ విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి స్క్రీనింగ్ టెస్ట్, ఆటోకాడ్ డిజైన్‌లో ఆన్లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించి 20 మందిని ఎంపిక చేసినట్టు ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బి.విజయ్ కుమార్, డెలివరీ హెడ్ కె.విజయ్ ప్రసాద్, మానవ వనరుల శాఖ మేనేజర్ బి.విజయ గ్రేస్, మానవ వనరుల శాఖ మేనేజర్ జి లోహిత, మానవ వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ జి.హరి తెలియజేశారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సివిల్, ఇ. ఇ. ఇ మరియు మెకానికల్ విద్యార్థులకు ఆటోకాడ్ సాఫ్ట్వేర్ మీద ఉద్యోగ అవకాశాల వల్ల వీరి భవిష్యత్తు ఎంతగానో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామ మూర్తి మాట్లాడుతూ కోర్ బ్రాంచెస్ వారికి ఇదొక సువర్ణ అవకాశం అని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాల్యం నుండే సేవాభావాన్ని పెంపొందించండి

విశాలాంధ్ర - రాజాం: మథర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని రాజాం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో మథర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ మాట్లాడుతూ బాల్యం నుండే మథర్ థెరిస్సా లాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య కుమార్, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఎస్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రమణ, కాశీనాథ్ భవాని, లీలారాణి రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడిన వారికి కూటమి అండ: కలిశెట్టి

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: పార్టీ కోసం కష్టపడిన వారికి కూటమి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. విజయనగరం క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగిన, పార్లమెంట్ కమిటీ, అనుబంధ కమిటీ, సాధికార కమిటీల ప్రతిపాదనల స్వీకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన విజయనగరం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రివర్యులు పతివాడ నారాయణ స్వామి, రాష్ట్ర, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, త్రిసభ్య కమిటీ సభ్యులు నవాజ్ షరీఫ్, మినిస్టర్ ఫర్ లేబర్, ఫ్యాక్టరీస్, బోయిలర్స్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ వాసంశెట్టి సుభాష్, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే గణబాబు, రాజాం శాసన సభ్యులు కోండ్రు మురళీమోహన్‌తో కలసి పాల్గొన్నారు.



ఈ సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానం స్వగ్రామమైన వీఎన్. పురంలో ఒక కార్యకర్తగా మొదలై పార్టీని నమ్ముకుని ఉన్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు విజయనగరం జిల్లాకి పార్లమెంట్ సభ్యులుగా అవకాశం ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

పెన్షన్‌ను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో లోచర్ల గ్రామానికి చెందిన అల్లబోయిన సత్యవతి పెన్షన్‌ను పునరుద్ధరించాలని మాజీ సర్పంచ్ మర్రాపు చిన్నంనాయుడు కోరారు. ఈమె పుట్టిక నుండి మూగ అని, ఈమెకు 64% శాతం సదరం సర్టిఫికెట్ కూడా ఉందని పెన్షన్‌ను నిలిపివేస్తున్నట్టు నోటీసు ప్రభుత్వం పంపిందని వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో కలెక్టరేట్ వద్ద మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ ఇంజనీర్ సరిత మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సుమారు 6వేల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం విజయనగరం పట్టణంలో 3 పంపిణీ కేంద్రాలు, గజపతినగరం, గంట్యాడలో ఒక్కో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇవే కాకుండా వివిధ పరిశ్రమల సహకారంతో పలుచోట్ల మట్టి గణపతి విగ్రహాల పంపిణీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలుష్య పరిరక్షణ కోసం ప్రతీఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాస మూర్తి, లోక్‌సత్తా అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్బంగా మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే వినియోగించాలని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పిలుపునిచ్చారు.

మంగళవారం కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద జిల్లా ఆర్యవైశ్య సంఘం (అర్బన్) ఆర్యవైశ్య సంఘం, జిల్లా అవొపా ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ కార్యక్రమంలో శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘంలన్నీ కలిపి ఒక్కటిగా వినాయకుని మట్టి బొమలు పంపిణి చేయడం గొప్ప విషయమన్నారు. సుమారు 2 వేల బొమ్మలు పంపిణి చేయడం పట్ల ఆమె ఆనందం వ్యక్త పరిచారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుమ్మరిగుంట శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవ్వా శ్రీనివాస్, ఏడుకొండలు, ఉపేంద్ర, పి.రామా, మాచర్ల చంద్రశేఖర్ గుప్త, డిమ్స్ రాజు, బొడ్డు పండు, విజ్జపు వెంకట శ్రీనివాసరావు, కొల్లా వెంకటరాజు, గూడూరు నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటి రాజేష్, ఎమ్ .పవన్ కుమార్, అడబాల వేంకటేష్ నాయుడు, కంకిపాటి రాజు,అభిలాష్, పృథ్వీ భార్గవ్, గురజాపు వేంకటేష్, హిమంత్, మహేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సత్య విద్యా సంస్థ ఆధ్వర్యంలో

సత్య విద్యా సంస్థలు ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పర్యావరణ హిత పంచగవ్య మట్టి గణపతి విగ్రహాల పంపిణీని కళాశాల ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టారు. కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సత్య విద్యా సంస్థలు గత 15 సంవత్సరాల నుంచి చేపడుతోందని, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, కళాశాల ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరప నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం రూరల్: వినాయక చవితి సందర్భంగా "సుధారాణి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం పార్క గేట్ వద్ద సుమారు 1000 వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు ఈశ్వరరావు, సెక్రటరీ ఉపేంద్ర కుమార్, ట్రజరర్ శిరీష మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా సుమారు 6 సంవత్సరాల నుండి విగ్రహలు పంపిణీ చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, పరమేశ్వర్‌రావు, మధుసూదన రావు, చంద్రశేఖర పట్నాయక్ పాల్గొన్నారు.

బొబ్బిలి : వినాయక చవితి పండుగ దినాన్ని మట్టి ప్రతిమలతో పూజ కార్యక్రమాలను నిర్వహించటమే మేలనిఅలాగే మట్టి వినాయక ప్రతిమలు పర్యావరణ హితమని స్థానిక డీఎస్పీ భవ్యరెడ్డిఅన్నారు. మంగళవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమాన్ని మూడవ రోజు రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు, క్లబ్ అధ్యక్షులు వి.శ్రీహరి కొనసాగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భవ్య రెడ్డి మట్టి వినాయక ప్రతిమను అందించి పర్యావరణ పరిరక్షణకు రోటరీ చేస్తున్న కృషికి సహకారాన్ని అందించాల్సినదిగా కోరారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి, పట్టణ సిఐ సతీష్ కుమార్, రూరల్ సిఐ నారాయణ రావు, ఎస్ఐ రమేష్‌లతోపాటు పోలీస్ సిబ్బందికి మట్టి ప్రతిమలను అందించారు. ప్రముఖ కంటివైద్యులు ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీ సభ్యులు డాక్టర్ కే వి అప్పరావుకి మట్టి ప్రతిమను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజాం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా సన్ స్కూల్ విద్యార్థులు మట్టితో వినాయకుడిని తయారుచేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ వై.భారతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కాలుష్యంను నివారించి, మన పర్యావరణాన్ని కాపాడుకునేందుకు అందరూ మట్టి వినాయకుడిని పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు బీఎస్పీ సిద్ధం

విశాలాంధ్ర - లక్కవరపుకోట: రానున్న పంచాయితీ, ఎంపీటీసీ, జడ్.పి.టి.సి సంస్థల ఎన్నికలకు బహుజన సమాజ్ పార్టీ పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోని కృష్ణ అన్నారు. శృంగవరపుకోట బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ధోని అప్పారావు అధ్యక్షతన జరిగిన మండల కేంద్రంలోని బిఎస్పి కార్యాలయంలో ఎస్.కోట నియోజకవర్గం పార్టీ క్యాడర్ సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ చిత్తశుద్ధితో ప్రజలకు మెరుగైన పాలనను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. శృంగవరపుకోటనియోజకవర్గ పరిధిలోని ఇప్పటివరకు కొనసాగుతున్న నియోజకవర్గం కార్యదర్శిగా కొనసాగుతున్న ఎల్లపు నగేష్ అనే వ్యక్తి పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేయడం వలన క్రమశిక్షణ ఉల్లంఘించడం వలన పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తొలగించి ఆ స్థానంలో కెర్రు దేముడును నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి, విశాఖపట్నం జిల్లా జోనల్ ఇన్చార్జి పి శివప్రసాద్, విశాఖ అధ్యక్షులు బి విశ్వనాథం, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి చైతన్యకుమార్, నియోజకవర్గ ఇన్చార్జి బోని అచ్యుత రమణ, పెందుర్తి ఇంచార్జి బి రమణ, మండల వైస్ ప్రెసిడెంట్ చెలికాని వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ యూనిట్ల స్థాపన లక్ష్యాలను సాధించాలి: జేసీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సోలార్ యూనిట్ల స్థాపనలో విద్యుత్ అధికారులు వారి లక్ష్యాలను సాధించాలని జె.సి సేతు మాధవన్ తెలిపారు. గ్రామాల్లో అవగాహన పెంచడం ద్వారా యూనిట్ల స్థాపన వేగవంతం చేయాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జేసీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మండల వారీగా లక్ష్యాలను, ప్రగతిని సమీక్షించారు. తక్కువగా సాధించిన వారిని కారణాలను అడిగారు. బ్యాంక్‌లు సుమారు 700 దరఖాస్తులు తిరస్కరించాయని, సిబిల్ స్కోర్ లబ్దిదారునికి లేనందున తిరస్కరించడం జరిగిందని బాంక్ అధికారులు తెలిపారు. ఏ ఏ బ్యాంక్ ల వద్ద దరఖాస్తులు పెండింగ్ ఉన్నదీ జాబితా తీసుకొని పరిష్కరించాలని ఎస్.ఈ కి సూచించారు. పి.ఎం సూర్యఘర్ పథకం లో రాష్ట్రా స్థాయి లో జిల్లా 8 వ స్థానం లో ఉందని, గత 3 నెలల్లో ప్రగతి ఆశాజనకంగా ఉందని జేసీ అభినందించారు. ఈ పి డి సి ఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ భారత ప్రధాని 13 ఫిబ్రవరి 2024న దేశవ్యాప్తంగా 1 కోటి గృహాలకు సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్‌లను వ్యవస్థాపించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, బాంక్ అధికారులు, హౌసింగ్ పి.డి మురళి, సోలార్ విద్యుత్ వెండర్స్, ఏ.డి లు, ఏ.ఈ కు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా డీ.బీ.ఎస్.యు మహాసభలు విజయవంతం



విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక యూత్ హాస్టల్‌లో దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదమైనట్లు రాష్ట్ర దళిత బహుజన శ్రామిక యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరిగిన మహాసభల ప్రతినిధుల సమావేశంలో వివిధ మండలాల నుండి 130 ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రతినిధుల సమావేశంలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, అంటరానిత నిర్మూలనకు ముందస్తు చర్యలు చేపట్టాలని, అత్యాచార బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, బాధితుల సాక్షుల హక్కులను అమలు చేస్తూ మండల విజిలెన్స్ అండ్ మోనిటర్ కమిటీలను ఏర్పాటు చేయాలని మొందూరి పోతరాజు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఎస్సీ ఎస్టీ సప్లై చట్టం ప్రకారము జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని కేటాయించిన నిధులు ప్రత్యక్షంగా ఎస్సీ ఎస్టీల వ్యక్తులకు కుటుంబాలకు సమూహాలకు ఉపయోగపడే విధంగా నిధులు పథకాలు ఉండాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వినియోగంపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని యందవ పోలయ్య తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 150 రోజుల పని దినాలు పెంచాలని 15 రోజుల్లో ఉపాధి కూలీ వేతనాలు చెల్లించాలని పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని యు రాము తీర్మానాన్ని ప్రతిపాదించారు. బాల్య వివాహాలు జిల్లాలో నిర్మూలించాలని మహిళల అత్యాచార కేసుల్లో బాధితులకు నష్ట పరిహారం తక్షణమే అందించాలని అన్ని రకాల వివక్షతల నుండి మహిళను కాపాడి సాధికారతకు కృషి చేయాలని జి రామ లక్ష్మీ ,ఎంపికైన ఎస్సీ ఎస్టీ ప్రజాప్రతినిధులు స్వేచ్ఛగా పనిచేసుకునేటట్లు అవకాశం కల్పించాలని, ప్రజాప్రతినిధులపై వివక్షత చూపించకుండా ఉండాలని భవిరెడ్డి శంకర్రావు తీర్మానాన్ని ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించింది. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్ పార్వతి (విజయనగరం) జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపీ రాజు (గరివిడి), ఉపాధ్యక్షులుగా కాగాన సంజీవి (బొబ్బిలి) జాయింట్ సెక్రటరీగా ఎన్ కళావతి, ట్రెజరర్ గా జి రామలక్ష్మి లతో పాటు జిల్లా కమిటీ సభ్యులు గా గొటివాడ మంగమ్మ, గొల్ల బాబు , గంట శివ, కె లలిత, కిల్లాడ అప్పారావు, వి అప్పలకొండ, సీర కనకమ్మ , నరసింహదొర ,ఆర్ ఈశ్వర రావు ఎన్నుకొబడ్డారు. ఎన్నికల పర్యవేక్షకులుగా డి బి ఎస్ యు జాతీయ నాయకులు భవరెడ్డి శంకర్రావు జి స్వామినాథములు వ్యవహరించారు.

మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర - లక్కవరపుకోట: మండల కేంద్రంలో గల ప్రాథమిక వైద్య ఆరగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి అభివృద్ధి సలహా మండల్ కమిటీ చైర్మన్ ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యంతరంగా నిలిచిపోయిన నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని, ప్రతి ఏడాది ఆసుపత్రి వినియోగానికి రెండు లక్షల రూపాయలు అవసరం ఉంటుందని దీనికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఆసుపత్రి వినియోగమునకు సుమారు రూ 43000 రూపాయలు ప్రభుత్వనకు పారిశుద్ధ్యం నిర్వహణ, స్టేషనరీ, ఎలక్ట్రికల్ ప్లంబింగ్, మరమ్మత్తులు, జిల్లా వైద్య ఆరోగ కేంద్రం నుంచి తెచ్చుటకు ప్రయాణ ఖర్చుల నిమిత్తము ఇతర 11 అంశాలపై అభివృద్ధి కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.అప్పారావు, డాక్టర్లు బి.అనిల్ కుమార్, వి.ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు కే దేవి, కే పార్వతి, ఎం పి హెచ్ ఈ ఓ ఎస్ రాజేంద్రప్రసాద్, సిహెచ్ఓ వై రమణమ్మ, పీహెచ్ ఎన్.రోజా రమణి పాల్గొన్నారు.

దళిత, ఆదివాసీ హక్కులు మానవ హక్కులే

విశాలాంధ్ర - విజయనగరం: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ. కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ హాస్టల్‌లో దళిత బహుజన శ్రామిక యూనియన్ ఏర్పాటుచేసిన ఎస్సీ, ఎస్టి పిఓఏ యాక్ట్‌పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. షెడ్యూల్ కులాలు, తెగల అత్యాచారాల నివారణ చట్టం ప్రత్యేకంగా వారిపై జరిగే నేరాలను దౌర్జన్యాలను నిర్వహిస్తూ పరిష్కరిస్తుందన్నారు. ఈ చట్టం భౌతిక హింస సామాజిక బహిష్కరణలు, ఆర్థిక దోపిడీతో సహా అనేక రకాల నేరాలను కవర్ చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏ. కృష్ణ ప్రసాద్, ఎం.అన్నపూర్ణమ్మ డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ విజయనగరం, చిట్టి బాబు, దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పెద్ద ఎత్తున దళితులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక అయ్యన్న పేట జంక్షన్లో ఉన్న మదర్ థెరిసా సేవా సంఘం బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆర్గనైజేషన్ 8వ వార్షికోత్సవాన్ని, మదర్ తెరిసా జయంతి మంగళవారం జరిపారు. అధ్యక్షులు కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్-త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో సంఘ గౌరవ అధ్యక్షులు- వేణుగోపాలం మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న పలు జర్నలిస్టులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సంధ్యారాణి, ఉపాధ్యాయునిలు శ్రావణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

మండలానికి 17,556 స్మార్ట్‌కార్డులు రాక

విశాలాంధ్ర-జామి: ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రేషన్ స్మార్ట్‌కార్డులు 17,556 వచ్చాయని సిఎస్‌డిటి ఎన్‌విఎస్.మూర్తి తెలిపారు. మండలంలో మొత్తం 37 రేషన్ దుఖాణాలు ఉన్నాయని, ఆయా రేషన్‌డిపోల పరిదిలో ఉన్న వారికి వచ్చిన స్మార్ట్‌కార్డులను పంపిణీ చేపట్టామన్నారు. అన్ని డిపోల పరిదిలో మొత్తం 17,655 రేషన్‌కార్డులు ఉన్నాయని, వాటికి సంభందించి మొదటి విడతలో 17,556 కార్డులు వచ్చాయని, మిగిలిన కార్డులు రెండవ విడతలో వస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం పంపిణీ జరుగుతున్నట్లుగా తెలిపారు.

మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని కలిసిన పట్నాల వెంకటేష్

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: విజయనగరంలో పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ పరిశీలకులుగా వచ్చిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాషిని బీసీ యాత సాధికారత రాష్ట్ర మెంబర్ పట్నాల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ప్రజా సేవలో విశేష కృషి చేసినందుకు గాను వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారికి శాలువాలు కప్పి, సన్మాన చిహ్నాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సహకులాల సంఘం అధ్యక్షులు చోడి ఆదినారాయణ, బీసీ యాత సాధికార జిల్లా కన్వీనర్ దుర్గారావు, రజక సంఘం అధ్యక్షుడు చిట్టితల్లి తదితరులు పాల్గొన్నారు.

సీతంలో ఇండక్షన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు నాలుగవ రోజు ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా "లెర్నింగ్ ఎక్స్‌పర్ట్"పై సదస్సు జరిగింది. డైరెక్టర్ - జోధా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జీవన జ్యోతి ఓల్లా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "క్యాంపస్-కంపాస్: నావిగేటింగ్ అవైలబుల్ రిసోర్సెస్ అండ్ ప్లాట్ ఫామ్స్ వర్క్ ఫర్ యు అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించుకునే మార్గాల గురించి ఆమె విస్తృతంగా వివరించారు. విద్యార్థి దశలో వచ్చే ఉద్యోగ అవకాశాలను ఎలా అందిపుచ్చుకోవాలో, వచ్చిన అవకాశాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామమూర్తి, మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజి : 3
విజయనగరం
బుధవారం 27, ఆగస్టు 2025

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం సిఐ జీవివి రమణ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లా దుతూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణ, పరిరక్షణ లో భాగంగా అందరూ మట్టి వినాయకుడిని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె.కిరణ్ కుమార్ నాయుడు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టం అమలపై న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బొబ్బిలి : జాతీయ న్యాయ సేవాధికార మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వులు మేరకు బొబ్బిలి మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి హేమ స్రవంతి జానకీ రామ్ ఎస్సి, ఎస్టీ యాక్ట్ పై న్యాయ అవగాహన సదస్సు ను బొబ్బిలి కోర్టు ఆవరణ లో మంగళవారం నిర్వహించారు. ఈ న్యాయ అవగాహన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హేమా స్రవంతి జానకిరామ్ మాట్లాడుతూ పౌర హక్కుల రక్షణ చట్టం 1955, షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల అత్యాచారాల నివారణ చట్టం 1989 ఈ రెండు చట్టాలు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల హక్కులను రక్షించడం, వారిపై దురాగతాలను నిరోధించడం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షెడ్యూల్ కులాలు, తెగల అత్యాచారాల నివారణ చట్టం ప్రత్యేకంగా వారిపై జరిగే నేరాలను దౌర్జన్యాలను అరికడుతుంది నుంచి అన్నారు. ఈ నేరాలవిచారణ కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు, బాధితులకు ఉపశమనము, పునరావాస కల్పించడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ చట్టం భౌతిక హింస, సామాజిక బహిష్కరణలు, ఆర్థిక దోపిడీతో సహా అనేక రకాల నేరాలను కవర్ చేస్తుందన్నారు. పిసిఆర్ చట్టం అంటరాని తనం, సంబంధిత వైకల్యాలను నిర్మూలించడంపై దృష్టి పెడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం ఆనంద్ కుమార్ , సీనియర్ న్యాయవాదులు , కక్షిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పూజలు నిర్వహించాలి : పట్టణ సీఐ సతీష్ కుమార్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ మరియు మండల పరిధిలోని వినాయక చవితి నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో పోలీస్ నిబంధనలు పాటించని పోలీస్ శాఖ సిబ్బంది కి సహయ సహకారాలు అందించాలని పట్టణ సీఐ కే సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణ సీఐ సతీష్ కుమార్ వినాయక చవితి నిర్వాహకులు తో పట్టణం లో పలు సెంటర్లో అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ గణపతి మండపములు ఏర్పాటు చేసుకొని గణపతి పూజలు నిర్వహించిన నిర్వాహకులు ఆన్లైన్ లో పోలీసు అధికారులు అనుమతి తప్పనిసరిగా పొందాలని ,అనుమతి పొందిన క్యూఆర్ కోడ్ మండపం వద్ద ఉంచాలని పట్టణ సీఐ సతీష్ కుమార్ తెలిపారు. మండపం నకు అమర్చిన విద్యుత్ తీగలు ఎవ్వరూ అనవసరముగా ముట్టకుండా జాగ్రత్తలు పాటించాలని , షార్ట్ సర్క్యూట్ కాకుండా వైరు కనెక్షన్ సరిగా అమర్చి ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకొనవలెను. వేడిని ఉత్పత్తి చేసే బల్బులు వాడకూడదని. పైన కవర్ లేని హాలోజన్, లాంప్లను వాడరాదని, కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రిపూట మండపములో నిద్రించాలని. మండపము వద్ద టపాకాయలు గాని, అగ్నికి కారణమగు వస్తువులను ఉండకూడదని , మండపము వద్ద జరుపు కార్యక్రమములు రోడుపై పోవు వారికి అసౌకర్యము కలిగించకుండా చూసుకొవాలని. ఒక వాలంటీర్ జనసమూహామును క్రమబద్ధీకరించునట్లు మండప నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, మండపమును మూయుటకు ముందు ప్రతి రాత్రి విగ్ర హము వద్ద వెలిగించి వున్న నూనె దీపముల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవాలని. మండపము దగ్గరలో ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా మండవ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని. నిబంధనలకు అనుగుణంగా లౌడ్ స్పీకర్లను ఖచ్చితంగా రాత్రి 10 గం? ల నుండి ఉదయం 6 గం? ల వరకు వినియోగించరాదని, మండపము వద్ద ఇసుక బస్తాలను నీటి బక్కట్లను అగ్ని నిరోధకముగా ఉంచవలేను. గణపతి నిమజ్జనం సమయము లో చిన్న పిల్లలను, ఈత రాని వారిని చెరువులలో దిగనివ్వరాదు. గణపతి నిమజ్జన సమయము లో ఊరేగింపు లో డీజే సౌండ్ లు వాడరాదని. గణపతి ఉత్సవాలు సందర్భంగా రికార్డింగ్ డాన్స్ లు వంటి అశ్లీల నృత్య కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

జామి ఎస్ఐ వీర జనార్దన్

విశాలాంధ్ర - జామి : వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసుకొనే గణేష్ మండపాలు ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జామి ఎస్.ఐ వీర జనార్దన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావు లేకుండా నిర్వహించాలని, అలాగే పోలీసులకు నిర్వాహకులు సహకరించాలని, పోలీసుశాఖ ఆంక్షలను, సూచనలను పాటించాలని కోరారు. వినాయక ఉత్సవాలు నిర్వహించే వారు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.netలాగిన్ అయి, నిర్దేశించిన అనుమతులు ఎటువంటి రుసుము చెల్లించకుండా పొందొచ్చని ఆయన తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ మతసామ రస్యాన్ని పాటించాలని, ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు. ఉత్సవాలను ప్రభుత్వ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించి నట్లయితే సంబంధిత పంచాయతీ అధికారుల నుండి అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాల నిర్వహణకు ఎలక్ట్రికల్, ఫైర్ శాఖల అనుమతులు కూడా పొందాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలన్నారు. ఉత్సవాల్లో డి.జే.లను వినియోగించేందుకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. మైకులు, సౌండ్ బాక్సుల వినియోగంతో ప్రజలకు ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. మైకులను నిర్దేశించిన సమయం, సౌండు వరకు మాత్రమే విని యోగించాలని సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాలన్నారు. మండపాల్లో రాత్రి సమయాల్లో దీపారాధన వలన ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని, ప్రమాదాల నియంత్రణకు మండపాల వద్ద ఇసుక, నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నిమజ్జనం నిర్వహించే సమయంలో ప్రమాదకరమైన రంగులు జల్లుకోవడం ప్రేలుడు, బాణాసంచా కాల్చడం నిషిద్ధమని, ఉత్సవాల్లో ఎటువంటి బాణాసంచాను వినియోగించకుండా చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులను కోరారు. ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహించినా, ఊరేగింపుల్లో డి. జేలు, బాణాసంచా వినియోగించినా, నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ ఐ వీర జనార్దన్ హెచ్చరించారు.

సీఎం సహాయ నిధి చెక్కును అందించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర - పూసపాటిరేగ : ఆపదలో ఉన్న బాధితులను అదుకోవడంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును లబ్ధిదారుకు మంగళవారం మంత్రి శ్రీనివాస్ అందజేశారు.పూసపాటిరేగ మండలం గోవిందపురం గ్రామానికి చెందిన విక్రం జగన్నాథం అనారోగ్య సమస్యతో విశాఖపట్నంలోని ఎంబి ఆసుపత్రిలో సర్వైకల్ ఆపరేషన్ చేయించుకున్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.ఎ 75,390 ఆర్థిక సాయం మంజూరు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జారీచేసిన రూ.ఎ 75,390 విలువైన చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారు విక్రం జగన్నాథంకు అందజేశారు.

ఘనంగా వినాయక చవితి పండుగ సంబరాలు

విశాలాంధ్ర - డెంకాద : మండలంలోని అక్కివరం ఆదర్శ పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ సిహెచ్ సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో మట్టి వినాయకుని విగ్రహం తయారు చేసి దానికి ఘనంగా పూజలు నిర్వహించారు వినాయక కథ చదివి విద్యార్థులకు వినిపించి ప్రసాదాల వితరణ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.10 వేలు జరిమాన

విశాలాంధ్ర - రామభద్రపురం : ఇటీవల వాహ నాల తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహ నం నడిపి నందుకు వారిపై కేసు నమోదు చేసి వారిని మంగళ వారము సాలూరు కోర్టు లో హాజరుపరచగా ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు జరీ మన న్యాయమూర్తి హర్షవర్ధన్ విధించారని అన్నారు. రామభద్రపురం జగనన్న కాలనీకి చెందిన పట్నాన బుజ్జి, 10 వేలు, విజయనగరం ధర్మపురికి చెందిన భోగి రమేష్ కి 10వేలు విధించారని అన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గమనించాలని కోరారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర - గజపతినగరం : జనసేన పార్టీ సిద్ధాంతమైన పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మంగళవారం ఉచిత మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ గజపతినగరం ఎం వెంకటాపురం గ్రామంలో జనసేన పార్టీ రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్ట్ కమిటీ డైరెక్టర్ తాళ్లపూడి స్వామిత్రి త్రివేది ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కమిటీ సభ్యురాలు పడాల అరుణ పాల్గొని ప్రజలకు మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు, ఐటీ విభాగం కోఆర్డినేటర్ బోడ సింగి సునీల్, యశ్వంత్, ప్రవీణ్, టిడిపి నాయకులు తుపాకుల వెంకట్రావు, మచ్చ ధనంజయ, శ్రీకాంత్, మెట్ల భాస్కర్, మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం : విద్యానికేతన్ కరెస్పాండెంట్ గట్టి పాపారావు

విశాలాంధ్ర - రాజాం : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విద్యానికేతన్ కరస్పాండెంట్ గట్టి పాపారావు సూచించారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో మట్టి వినాయకుని తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మట్టి వినాయకుడిని అందరూ పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలు వలన నీరు కాలుష్యం అవుతుందని దీనితో మన ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు.మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం వలన పర్యావరణ సమతుల్యతను కాపాడడమే కాకుండా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే వీలుంటుందని తెలిపారు. చిన్నారులు, యువత,మహిళలు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి ఆదర్శంగా నిలవాలని కరెస్పాండెంట్ పాపారావు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల విద్య, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

కొత్తవలస మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ ఎస్.విజయ్ చందర్

విశాలాంధ్ర - వేపాడ : ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్య, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తవలస మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ ఎస్. విజయ్ చందర్ అన్నారు. మండలంలోని కే.జి.పూడిలో గల ప్రభుత్వ గిరిజన బాలుర సంక్షేమ ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, వసతి గృహం పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. అలాగే విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు.అలాగే విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అలాగే వసతి గృహంలో గల మౌలిక వసతులపై అలాగే ప్రభుత్వం అందిస్తున్న కాస్మోటిక్ చార్జీలు, యూనిఫామ్ ఏకరూప దుస్తులు వాటిని కుట్టించుకునేందుకు గల చార్జీలు సక్రమంగా అందుతున్నయా లేదా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.అలాగే మరుగుదొడ్లకు తలుపులు సక్రమంగా లేకపోవడం గమనించిన ఆయన ఐటిడిఏ పిఓను సంప్రదించి రిపేర్లు చేయించాలని అలాగే విద్యార్థులకు చక్కని పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని వార్డేన్ కు ఆదేశించారు.అలాగే చుట్టూ కొండ ప్రాంతం కాబట్టి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ప్రస్తుత వర్షాకాలం కాబట్టి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట వల్లంపూడి ఏఎస్ఐ బి.నాగేశ్వరరావు, సిబ్బంది శివ కేశవ్,పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని భూదేవిపేట గ్రామంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొత్త రేషన్ కార్డులను మంగళవారం కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కనకాల హేమ సుందర్, టిడిపి నాయకులు జగ్గినేని సత్తిబాబు మరియు సచివాలయ సిబ్బంది, రేషన్ షాప్ డీలర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.